తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
శనివారం
20 సెప్టెంబర్ 2025
Follow :



- డెత్ గ్రాట్యూటీ సత్వరంగా ఇచ్చినందుకు మంత్రికి బాధిత కుటుంబీకుల కృతజ్ఞతలు
- 20 బాధిత కుటుంబాలకు రూ. కోటి ఐదు లక్షలు అందజేసిన మంత్రి

**మంత్రి సురేఖ గ్రాట్యూటీ కింద అందజేసిన గ్రాంటు వివరాలు**

| | |
|---|---|
| డెత్ గ్రాట్యూటీ | రూ. 8 లక్షలు |
| డెత్ ఎక్స్ గ్రేషియా | రూ. 50 వేలు |
| అంత్యక్రియల ఖర్చు | రూ. 30 వేలు |
| ఉద్యోగ సమయంలో అంగ వైకల్యం | రూ. 2 లక్షలు |
| వైద్య ఖర్చుల చెల్లింపు | రూ. 2 లక్షలు |
| విద్యా సదుపాయం | రూ. 2 లక్షలు |
| ఉపనయన గ్రాంటు | రూ. 50 వేలు. |

# సురేఖమ్మ.. నువ్వు సల్లంగుండాలె..!



హైదరాబాద్ (జనంసాక్షి) :
స్టేట్ ఎండోమెంటు శాఖ పరిధిలోని పలువురికి డెత్ గ్రాట్యూటీ సత్వరంగా ఇప్పించినందుకు రాష్ట్ర మంత్రి కొండా సురేఖకి బాధిత కుటుంబీకులు ఆత్మీయ కృతజ్ఞతలు తెలిపారు. సురేఖమ్మ... నువ్వు సల్లంగుండాలె అంటూ భావోద్వేగ వచనాలతో ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర దేవాదాయ శాఖ పరిధిలో విధి నిర్వహణలో మరణించిన కుటుంబాలకు డెత్ గ్రాట్యూటీని శుక్రవారం రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అందజేశారు. అయితే, డెత్ గ్రాట్యూటీ ఇచ్చినందుకు దేవాదాయ శాఖ మంత్రి సురేఖకి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం తన పేషీలో 20 బాధిత కుటుంబాలకు రూ. కోటి ఐదు లక్షలు స్వయంగా ఇచ్చారు. విధి నిర్వహణలో చనిపోయిన ఆరుగురు ఎండోమెంటు ఉద్యోగుల కుటుంబాలకు, రీటైర్ అయిన ఉద్యోగులకు, ఉపనయనం బెనిఫిట్స్, ఎడ్యుకేషన్ లోన్ సంబంధిత సాయాలను అందజేశారు. అయితే, ఈ గ్రాట్యూటీ ప్రక్రియను వేగవంతం చేసి, తమకు గ్రాట్యూటీ ఫండ్ త్వరితగతిన వచ్చేందుకు సాయం చేసిన మంత్రి సురేఖకు బాధిత కుటుంబీకులు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ... ఎండోమెంటు ఉద్యోగులకు ఎటువంటి కష్టం వచ్చినా తాను ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసానిచ్చారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాల బాగోగులను మంత్రి సురేఖ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బాధిత మహిళలు మంత్రితో తమ సమస్యలు చెప్పుకుంటూ వాపోయారు. డ్యూటీలో తమ భర్త చనిపోవడంతో తమ కుటుంబాలు ఆర్థికంగా చితికిపోతున్నాయని మంత్రి దృష్టికి పలువురు మహిళలు తీసుకొచ్చారు. అయితే, ఆర్థిక ఇబ్బంది ఉన్న మహిళలకు అండగా నిలిచేందుకు ఏదైనా మార్గాలను అన్వేషించి, తగు న్యాయం చేయాలని ఎండోమెంటు ఉన్నతాధికారులను ఆదేశించారు. మన దేవాదాయ శాఖ కోసం సేవలు అందిస్తున్న క్రమంలో మరణించిన వారి కుటుంబాలకు కేవలం గ్రాట్యూటీ ఇచ్చి సరిపెట్టొద్దని, ఎక్కడ... ఏ విధంగా సాధ్యమైనా మన బాధ్యతగా సాయం చేయాల్సిన అవసరం ఉందని మంత్రి సురేఖ గుర్తు చేశారు. మంత్రి సురేఖ స్పందనకు బాధిత మహిళలు కన్నీరు పెడుతూ భావోద్వేగానికి గురయ్యారు. వారిని మంత్రి సురేఖ ఓదార్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్స్ పల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, అడిషనల్ కమిషనర్ కృష్ణవేణి, వెంకటేశ్, రామకృష్ణరావు, పీఎస్ సోమరాజు, ఓఎస్డీ సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పాలన అధికారుల నియామకం

**తలకొండపల్లి సెప్టెంబర్ 19(జనంసాక్షి):** మండలంలో ఉన్న తొమ్మిది రెవెన్యూ క్లస్టర్ గ్రామాలకు పాలన అధికారులను ప్రభుత్వం నియమించినట్లు తహసిల్దార్ కే.రమేష్ తెలిపారు. తలకొండపల్లి,గ్రామాలకు ఎస్. శంకరయ్య, వెల్జాల్, తిమ్మాపూర్, వెంకటాపూర్ గ్రామాలకు కే.రమేష్, చుక్కాపూర్,చెన్నారం,యడవల్లి గ్రామాలకు ఫాతిమా, రాంపూర్, మెదక్ పల్లి గ్రామాలకు కే.శ్రీశైలం,గట్టు ఇప్పలపల్లి, బి.చెన్నయ్య,చీపునుంతల గ్రామానికి, కే.భాగ్యలక్ష్మి లను గ్రామ పాలన అధికారులుగా నియమించినట్లు తెలిపారు.



## బీఆర్ఎస్ నాయకుడికి అండగా శుభప్రద్ పటేల్

**తాండూరు సెప్టెంబర్ 19(జనంసాక్షి) :** వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండల పరిధిలోని బుద్దారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు శ్రీనివాస్ ముదిరాజ్ కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ సభ్యులు,బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు శుభప్రద్ పటేల్ అండగా నిలిచారు.శుక్రవారం బీఆర్ఎస్ నాయకుడు శ్రీనివాస్ ముదిరాజ్ సోదరి అనారోగ్యంతో వికారాబాద్ మిషన్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకొని పరామర్శించారు.అనంతరం ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి ఆమెకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు.అదే విధంగా ఫీజులో రాయితీ ఇవ్వాలని కోరారు.బీఆర్ఎస్ నాయకుడు శ్రీనివాస్ ముదిరాజ్ కుటుంబానికి అండగా ఉంటామని శుభప్రద్ పటేల్ అన్నారు.

## మహిళా సాధికారత దిశగా లయోలా అకాడమీ మిల్లెట్ మహోత్సవం



**అల్వాల్,సెప్టెంబర్ 19(జనంసాక్షి):** తెలంగాణ ప్రభుత్వ "వన్ కార్పొరేట్-వన్ విలేజ్" స్ఫూర్తితో లయోలా అకాడమీ "వన్ కార్పొరేట్-వన్ కాలేజ్-వన్ విలేజ్" సంకల్పంలో భాగంగా మూడు రోజుల మిల్లెట్ ఫెస్టివల్ను ప్రారంభించింది. ఐ క్యు ఏసి విభాగం ఆధ్వర్యంలో ఈ-సెల్, ప్లానెట్, వ్యవసాయం, ఫుడ్ సైన్స్, న్యూట్రిషన్, డైటెటిక్స్, ఫుడ్ టెక్నాలజీ విభాగాలు సంయుక్తంగా నిర్వహించాయి. మహిళా సాధికారత, గ్రామీణాభివృద్ధి లక్ష్యంగా నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని మంత్రి సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, డా. జాన్సన్ స్టాన్లీ (సీఈఓ, న్యూట్రిహబ్-ఐకార్-ఐఐఎంఆర్), లయోలా అకాడమీ మేనేజ్‌మెంట్ పాల్గొన్నారు. సీతక్క మాట్లాడుతూ"మిల్లెట్స్ ఆరోగ్యానికి మేలు చేస్తాయి. పట్టుదలతో కష్టపడితే విజయాలు సాధ్యం" అన్నారు. రాజశేఖర్ రెడ్డి యువత సీతక్క జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. డా. స్టాన్లీ మిల్లెట్స్ పోషకాహార భద్రతతో పాటు మహిళా వ్యాపారావిష్కరణ లకు దోహదమని పేర్కొన్నారు. ప్రదర్శనలు, విక్రయాలు, అవగాహన కార్యక్రమాలు ఈ ఉత్సవంలో భాగమయ్యాయి. విద్యార్థుల ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ మహోత్సవం అంతర్జాతీయ మిల్లెట్స్ సంవత్సరం -2023 స్ఫూర్తిగా, మహిళా రైతుల సంవత్సరం-2026కు వారధిగా నిలుస్తుంది. న్యూట్రిహబ్, మిల్లెట్‌షెఫ్, వాసన్, జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఎగ్జిబిషన్ భాగస్వాములుగా వ్యవహరించాయి.



## నల్ల మల్లీస్ ఆదర్శ మహిళా చారిటబుల్ ట్రస్ట్ నిర్వహించిన చీరల పంపిణీలో పాల్గొన్న మంత్రి వివేక్

నిజాంపేట్ సెప్టెంబర్19( జనం సాక్షి)
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ నిజాంపేట, రాజీవ్ గృహకాల్పలో బతుకమ్మ పండుగ సందర్భంగా నల్లమల్లిస్ ఆదర్శ మహిళ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్ పర్సన్ నల్లమల్లి సామ్రాజ్యలక్ష్మి (రాధ) నిర్వహించిన 1000 మంది మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమంలోలి ముఖ్యతిథులుగా రాష్ట్ర కార్మిక గనుల శాఖామంత్రి వర్యులు డా గడ్డం వివేక్ వెంకట స్వామి, తెలంగాణ రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాం రెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి, విశిష్ట గోల్డ్, డైమండ్ అధినేత పల బట్ల ఆనంద్ హాజరై పాల్గొన్నారు. అనంతరం ట్రస్ట్ ద్వారా పేద విద్యార్థికి 5000 రూ . స్కాలర్ షిప్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, ట్రస్ట్ సభ్యులు కే. సరిత, శ్రీదేవి ,అరుణ, రాధిక, అనంతలక్ష్మి, స్రవంతి, శశికళ, పల్లా శశికళ, విజయశ్రీ, అనిత, పద్మ, సరిత, వీణ సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత



**కేశంపేట, సెప్టెంబర్ 19 (జనంసాక్షి) :** మండల పరిధిలోని లే మామిడి గ్రామానికి చెందిన దిద్దెల రాములమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. విషయాన్ని తెలుసుకున్న గ్రామ మాజీ సర్పంచ్ శ్రీశైలం గౌడ్ రాములమ్మ మృతి పట్ల సంతాపాన్ని తెలియజేసి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో జగత్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి , జైపాల్ రెడ్డి, కావలి నరేష్ , దిద్దెల యాదయ్య, దిద్దిల పారేశ, డప్పు రామచంద్ర య్య పాల్గొన్నారు.

## బిఎస్ఎఫ్ 19వ ఆవిర్భావ సభను విజయవంతం చేయండి: బోరెల్లి సురేష్



**ఓయూ సెప్టెంబర్ 19 (జనంసాక్షి):** సెప్టెంబర్ 28న బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ (బీఎస్ఎఫ్) 19వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించే సభను విజయవంతం చేయాలని బీఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా, ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ ప్రాంగణంలో ఏంఎస్ఎఫ్ ఆల్ యూనివర్సిటీస్ జాతీయ కోఆర్డినేటర్ పల్లెర్ల సుధాకర్, ఓయూ జేఏసీ నాయకులు మిడతల పల్లి విజయ్ చేతుల మీదుగా బీఎస్ఎఫ్ 19వ ఆవిర్భావ దినోత్సవ కరపత్రం విడుదల చేశారు.

# రోడ్డుపై విరిగి పడ్డ చెట్టు

- గ్రామస్తుల సహకారంతో తొలగించిన పోలీసులు



**కేశంపేట, సెప్టెంబర్ 19 (జనంసాక్షి) :** మండల పరిధిలోని కొత్తపేట గ్రామం నుండి సంతాపూర్ గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిపై గురువారం రాత్రి చెట్టు విరిగిపడింది. చెట్టు రోడ్డుపై అడ్డంగా పడటంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులు గ్రామస్తుల సహకారంతో చెట్టును తొలగించారు. వాహనదారులకు అంతరాయం కలగకుండా చెట్టును తొలగించిన పోలీసు కానిస్టేబుల్ లు పురుషోత్తం, కిరణ్ లను ఆయా గ్రామాల ప్రజలు అభినందించారు.

# చెట్లతోనే మానవాళికి మనుగడ

- ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి



**కేశంపేట్, సెప్టెంబర్ 19 (జనంసాక్షి) :** చెట్లతోనే మానవాళికి మనుగడ ఉంటుందని ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి అన్నారు. స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి ఎంపీడీవో మొ క్కలు నాటారు. నాటిన ప్రతి మొక్కను బాధ్యతతో సంరక్షించాలని సూచిం చారు. ఈ సందర్భంగా స్వచ్ఛ ప్రతిజ్ఞ చేసి విద్యార్థినీ విద్యార్థులకు పారిశుద్ధ్యం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ కిష్టయ్య, హౌసిం గ్ ఏఈ కిషన్, గ్రామపంచాయతీ కార్యదర్శి విద్యావతి, ప్రధానోపాధ్యాయులు విద్యావతి పాల్గొన్నారు.

# పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి

## – బిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి జంగయ్య




**వికారాబాద్ సెప్టెంబర్ 19, (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ లో ఉన్నటువంటి స్కాలర్షిప్ లను ఫీజు రీయింబర్స్మెంట్ మొత్తాన్ని వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ వికారాబాద్ జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి జంగయ్య ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చేస్తారోలో మహా ర్యాలీ నిర్వహించి ధర్నా చేశారు, పోలీసులు వారిని అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ తరలించారు, ఈ సందర్బంగా బీఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి జంగయ్య మాట్లాడుతూ రేవంత్ రెడ్డి అధికారం చేపట్టిన సంవత్సరంలోపే రియంబర్స్మెంట్ నిధులన్ని చెల్లిస్తామని చెప్పి రియంబర్స్మెంట్ కై విద్యార్థులు రోడ్డెక్కిన స్పందించకపోవడం సిగ్గుచేటని, రాష్ట్ర ప్రభుత్వానికి అందాల పోటీలు నిర్వహించడానికి, మూసి సుందరీకరణ కోసం, ఫోర్త్ సిటీ నిర్మించడం కోసం లక్షల కోట్లు ఖర్చు చేస్తున్న ప్రభుత్వానికి పేదవర్గాల పిల్లలు చదువుకునే పథకమైన ఫీజు రియంబర్స్మెంట్ కి విడుదల చేయడానికి నిధులు ఉండకపోవడం సిగ్గుచేటని, రియంబర్స్మెంట్ రాకపోవడంతో ఉన్నత విద్యకు వెళ్లాలనుకున్న విద్యార్థులను కాలేజీల యాజమాన్యాలు ఫీజుల కోసం ఇబ్బందులకు గురిచేస్తున్నాయని, ఫీజు రియంబర్స్మెంట్ ఇబ్బందులు అట్టడుగు వర్గాల విద్యార్థులకు ఉన్నత విద్య అందని ద్రాక్షలా తయారైందని, విద్యాశాఖ మంత్రిగా ఉన్నటువంటి రేవంత్ రెడ్డి ఫీజు రీయంబర్స్మెంట్ సమస్యపై సమీక్షించకపోవడం చూస్తుంటే పేద విద్యార్థులపై ముఖ్యమంత్రి ఉన్న ప్రేమ ఏపాటిదో తేటతెల్లమైందన్నారు, ఫీజు రియంబర్స్మెంట్ అనేది విద్యార్థులకు ప్రభుత్వం వేసే బిక్ష కాదు అది విద్యార్థుల హక్కు తక్షణమే ప్రభుత్వం అరకొర కేటాయింపులు కాకుండా పూర్తి రియంబర్స్మెంట్ నిధులను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి జిల్లా నాయకులు జిల్లా నాయకులు జుబేర్, బాలు, అజయ్ సర్ఫరాజ్, పర్వేజ్, సురేశ్, వివిధ కళాశాలల విద్యార్థులు తరితలు పాల్గొనారు.

# హెచ్ఐసీసీలో ఇంధన సమర్థతపై సీఐఐ-జీబీసీ సదస్సు

- 'పరిశ్రమ-విద్యాసంస్థల' అనుసంధానానికి కీలక ముందడుగు



**ఖైరతాబాద్, సెప్టెంబర్ 19 (జనంసాక్షి) :** కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ, గ్రీన్ బిజి నెస్ సెంటర్(సీఐఐ-జీబీసీ) కలిసి హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్(హెచ్ఐసీసీ)లో 24వ ఇంధన సామర్థ్య సదస్సు-2025లో భాగంగా ఒక ఎకమడిక్ పేపర్ ప్రజంటేషన్‌ను విజయవంతంగా నిర్వహించాయి. పరిశ్రమకు చెందిన నిపుణుల నుంచి పోస్ట్ గ్రాడ్యుయేట్లు, పీహెచ్‌డీ స్కాలర్లు, పరిశోధకులు, శాస్త్రవేత్తలు అంతా ఒకచోట కలిసి తక్కువ కర్బన ఉద్గారాలు వెలువడే టెక్నాలజీలు, ఇంధన సామర్థ్యంపై దృష్టిపెట్టేలా అత్యాధునిక పరిశోధనను ఇక్కడ ప్రదర్శించారు. ఈ ప్రజంటేష న్లలో పారిశ్రామిక ఇంధన సమర్థత, నెట్ జీరో వ్యూ హాలు, పునరుద్ధరణీయ ఇంధన వాడకం, గ్రీన్ హైడ్రోజన్, కార్బన్ క్యాప్చర్, వేస్ట్ హీట్ రికవరీ తదితరాలు ఉన్నాయి. పరిశ్రమ, విద్యాసంస్థల నిపుణులతో కూడిన ప్యానల్ క్షుణ్ణంగా పరిశీలిం చిన తర్వాత కొన్ని పరిశోధన పత్రాలను ఎంపిక చేశారు. ఇందుకోసం వాటిలో ఉన్న ఆవిష్కరణ, స్కేలబులిటీ, అవిచూపగలిగే ప్రభావం లాంటి అంశాలను ప్రమాణంగా తీసుకున్నారు. విజేతలు పైలట్ ప్రాజెక్టులు చేపట్టేందుకు వీలుగా ప్రముఖ పరిశ్రమల భాగస్వాములతో కలిసి పనిచేసేందుకు ప్రోత్సహిస్తారు.

## సమ్మిళిత జీవనోపాదులపై అవగాహన కార్యక్రమం

**కొడంగల్ ,సెప్టెంబర్ 18(జనంసాక్షి):** ప్రస్తుతం మార్కెట్లో ఎక్కువగా కలుషితమైన ఆహార పదార్థాలు తినడం ద్వారా మనం మన పిల్లలు అనారోగ్యల పలు అవుతున్నారని మండల కోర్డినేటర్ రాయల భూపతి పేర్కొన్నారు.కొడంగల్ మండలం నాగారం గ్రామంలో టిజిఐఎల్ పి (టిజిఐఎల్‌పి) సమ్మిళిత జీవనోపాదుల పర్టిసిపేంట్రీ సభ్యులతో వివిధ రకాల జీవనోపదులపై అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మండల కోర్డినేటర్ రాయల భూపతి మాట్లాడుతూ నేటి సమాజంలో అందరం ఆరోగ్యాంగా ఉండాలి అంటే న్యూట్రిషన్ పండ్ల మొక్కలు, పెరటి తోటలో ఆర్గానిక్ పద్ధతిలో కూరగాయలను సాగు చేసుకోవాలని పాడి పశువుల నుండి సంరక్షించుకొని, సాగు ద్వారా వచ్చిన తాజా ఆకుకూరలు, కాయగూరలు ఆహారంగా తిని ఆరోగ్యాంగా ఉండాలని సూచించడం జరిగింది. చేతి వృత్తుల తయారు, టైలరింగ్, ఎంబ్రాడింగ్, చేపల పెంపకం, పెరటికోళ్ల పెంపకం, కూరగాయల సాగు, పిండి వంటకాలు, పచ్చళ్ళు తయారీ,దాల్ మిల్, పెట్టిషాప్స్, తమ గ్రామంలోని బౌగోలిక మార్కెట్ పరిస్థితులకు అనుకూలమైన పలు రకాల వ్యాపారాల గూర్చి చర్చించడం జరిగింది. కార్యక్రమంలో కోచెస్ అరుణ జ్యోతి, యాదమ్మ, టీజీఐఎల్పి పర్టిసిపేంట్స్ మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



## కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వినతిపత్రం చేసిన బిజెపి నాయకులు



**కాప్రా సెప్టెంబర్ 19 (జనంసాక్షి) :** చర్లపల్లి డివిజన్ పరిధిలోని సాయి నగర్ కాలనీ, కృష్ణారెడ్డి కాలనీ, తాళ్ళకిష్టమ్మ కాలనీ, తదితర ప్రాంతాల్లో వర్షం నీటితో ఇళ్లలోకి నీళ్లు వచ్చి ఇంట్లోని విలువైన వస్తువులు, ప్రజలు తీవ్ర అనారోగ్యం తో తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని వెంటనే సమస్యలు పరిష్కరించాలని బిజెపి నాయకులు కాప్రా డిప్యూటీ కమిషనర్ కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీలోని ప్రజలు ఈ విషయమే గత 6 సంవత్సరాల నుండి ఈ విషయమై కాప్రా సర్కిల్ జిహెచ్ఎంసి అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినను ఎలాంటి స్పందన లేదు, గత ఐదు సంవత్సరాలలో 3సార్లు యు జి డి డ్రైనేజ్ లైన్ లు వేయడం జరిగింది కానీ సమస్య మాత్రం యధావిధిగా అలాగే ఉంది ఆయా పనుల్లో అవినీతికి అలవాటు పడిన అధికారులు క కాంట్రాక్టర్‌తో కుమ్మక్కై నాణ్యత లేకుండా మరియు తూతూ మంత్రంగా పనులు వల్లనే ఇలా ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు ఆవేదన చెందారు కావున ఈ విషయమై తక్షణమే స్పందించి ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించగలరని మరియు ఇంతకు ముందు చేసిన పనులపై సమగ్ర విచారణ జరిపించి అధికారులపై చర్యలు తీసుకోవాలని బిజెపి తరఫున డిమాండ్ చేస్తున్నాము లేనియెడల ప్రజలతో కలిసి కాప్రా సర్కిల్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా చేపడతామని హెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఆనంద్ గౌడ్, వెంకులు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# నాచారం ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో బర్త్ డే బంప్స్ ఘటనపై విచారణ, చర్యలు

**నాచారం (జనంసాక్షి) :** నాచారంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో 9వ తరగతి చదవుతున్న విద్యార్థిని తోటి విద్యార్థులు చిత్రహింసలు పెట్టి బర్త్ డే బంప్స్ పేరిట ప్రయివేటు పార్ట్స్ పై దాడి చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చిందని, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ యాజమాన్యంకు ధన దోపిడీపై ఉన్న శ్రద్ధ... విద్యార్థుల భద్రతపై లేకపోవడం సిగ్గుచేటని నిరసిస్తూ, దాడి ఘటనపై పోలీసులు, విద్యాశాఖ అధికారులు నిష్పక్షపాతంగా పూర్తి స్థాయి విచారణ జరపాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) మేడ్చల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో నాచారం ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా లిఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి. సత్య ప్రసాద్‌లి మాట్లాడుతూ నాచారంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో 9వ తరగతి చదువుతున్న బాలుడు గత నెల ఆగస్టు 29న బాలుడు పుట్టిన రోజు సందర్భంగా ప్రతి రోజు మాదిరిగానే 29న కూడా స్కూల్ కి వెళ్లినట్లు విద్యార్థి తల్లిదండ్రులు పన్నాల సునీత, బోర్రా చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. స్కూల్లో మధ్యాహ్నా సమయంలో తమ కుమారుడు రిశాంత్ రెడ్డి స్నేహితులు బర్డే బంప్స అనుకుంటూ ఇష్టం వచ్చినట్టు కొట్టి, తన్ని, మర్మాంగాలపై మోకాలితో తన్నడంతో తీవ్ర నొప్పితో తమ కుమారుడు కింద పడిపోయినట్టు తెలిపారు. తమ కుమారుడి మర్మాంగాల నుండి రక్తం కారడంతో నొప్పి అని క్లాస్ రూంలో జరిగిన విషయాన్ని వైస్ ప్రిన్సిపల్ కు తెలిపినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. విషయాన్ని గమనించిన ఇన్చార్జి, వైస్ ప్రిన్సిపాల్ ఆలస్యంగా ఆసుపత్రికి తరలించారు. అక్కడ బాలుడిని పరీక్షించిన డాక్టర్లు వేరే ఆసుపత్రికి తరలించినట్టు తెలిపారు. వైద్య పరీక్షల అనంతరం విద్యార్థి వృషణం దెబ్బతిన్నట్టుగా నిర్ధారించి, శస్త్ర చికిత్స కోసం బంజారా హిల్స్‌ని కేర్ ఆసుపత్రికి పంపినట్టు తెలిపారు. కానీ తమ బాలుడి విషయంలో స్కూల్ యాజమాన్యం పూర్తిగా నిర్లక్ష్యం వహించిందని వారిపై చర్యలు తీసుకోవాలని నాచారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. ఢిల్లీ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం చైర్మన్, సంబంధిత సెక్షన్ ఆఫీసర్, విద్యార్థిని గాయ పరిచిన వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నట్టు తెలిపారు. వాస్తవానికి ఢిల్లీ పబ్లిక్ స్కూల్ తరచూ అనేక ఘటనలకు నిలయంగా మారిందన్నారు.సదరు పాఠశాల విద్య హక్కు చట్టాన్ని అమలు చేయకుండా దుర్మార్గంగా వ్యవహరిస్తోందన్నారు. సమాజానికి సరైన రీతిలో విద్యా బోధన జరపాలి, కానీ సదరు యాజమాన్యం విద్యార్థులు వారి తల్లిదండ్రుల నుండి కేవలం ధనార్జన వసూళ్ల ధ్యేయంగా వ్యవహరిస్తోందే తప్ప, సమాజం,విలువలు, క్రమశిక్షణ వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వకపోవడం వల్లనే ఇటువంటి ఘటనలు పునరావృతం అవుతున్నాయని ఆరోపించారు. రోడ్లు,భూములను కబ్జాలు చేసిన డబ్బులతో ప్రజాప్రతినిధులు అవ్వడం తప్ప ఎటువంటి సమాజ కాంక్షకు దోహదం లేదని విమర్శించారు. వ్యవస్థలను తప్పుదోవ పట్టించడం,ఈ ఘటనపై పోలీసులను తప్పుద్రోవ పట్టించిన ఢిల్లీ పబ్లిక్ స్కూల్ చైర్మన్ మల్క కొమురయ్య పై కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు.ఢిల్లీ పబ్లిక్ స్కూల్ బాధిత విద్యార్థి వైద్య ఖర్చులు యాజమాన్యమే భరించాలని వారు డిమాండ్ చేశారు.ఈ ధర్నా కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు గిరిబాబు, శేఖర్, రాకేష్ ,ప్రభు, శ్రీకాంత్....ఏఐఎస్ఎఫ్ నేతలు మహేష్, అజీమ్ పాషా, సమీర్, సోను, షాబాజ్, ఇర్ఫాన్, రాజేష్,విజయకుమార్, ఆకాష్, అజయ్, స్వాజిత్, జీవన్, వికాస్ తదితరులు పాల్గొన్నారు.



# నాణ్యత ప్రమాణాలతో అభివృద్ధి పనులు చేపట్టాలి

- మాజీ వైస్ చైర్మన్ కె. నరేందర్ రెడ్డి



**రాజేంద్రనగర్, సెప్టెంబర్19 (జనంసాక్షి):** మణికొండ మున్సిపాలిటీలోని లక్ష్మీ నగర్ కాలనీలోని బీరప్పల స్వామి దేవాలయం ఎదురుగా లాంకో హిల్స్ వెళ్లే దారిలో జరుగుతున్న రోడ్డు పనులను మాజీ మున్సిపాలిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇదివరకే ఈ రోడ్డు వేస్తే ఒకసారి కుంగిపోయిందని, ఒకసారి ప్యాచ్ వర్క్ వేస్తే వెళ్ళిపోయిందని కనుక అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు బి.రవికాంత్ రెడ్డి. ప్రధాన కార్యదర్శి కె. రామ్ రెడ్డి, ఉపాధ్యక్షులు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి క్రికెట్ పోటీలకు 16 మంది ఎంపిక



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 19 (జనంసాక్షి):** ఇబ్రహీంపట్నంలోని గురుకుల విద్య పీఠ్ నియోజకవర్గస్థాయి అండర్ 17 విభాగంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. టోర్నమెంటులో క్రీడాకారుల క్రీడా నైపుణ్యాల ఆధారంగా 16 మంది అండర్ 17 క్రికెట్ క్రీడలకు ఎంపికైనట్లు జోనల్ సెక్రెటరీ సుశీల తెలిపారు. దసరా సెలవుల తర్వాత జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులకు క్రీడలు నిర్వహించనున్నట్లు చెప్పారు. క్రీడాకారులు మరింత క్రీడా నైపుణ్యాలను ప్రదర్శించి జిల్లా స్థాయిలో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రేమ్ చందర్, పిడీలు నరసింహ, రాజు, యాదమ్మ, అప్సర నిస, కవిత, రాములయ్య, శేఖర్ శ్రీకాంత్, అంజి, హరీష్, రవి, సుదర్శన్ రెడ్డి, శ్రీను పాల్గొన్నారు.

# యాచారంలో స్వచ్ఛతా హి సేవ కార్యక్రమం పాల్గొన్న జిల్లా పరిషత్ సీఈఓ కృష్ణ రెడ్డి

**యాచారం, సెప్టెంబరు 19 (జనంసాక్షి):** గ్రామీణ ప్రాంతాలు పారిశుద్ధం దిశగా అడుగులు వేయాలని స్వచ్ఛతా హి సేవ ప్రచార కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ కృష్ణ రెడ్డి అన్నారు. త్రాగు నీరు, పారిశుధ్య విభాగం స్వచ్ఛతా హి సేవ కార్యక్రమ ప్రచారంలో భాగంగా శుక్రవారం జిల్లా పరిషత్ సీఈఓ కృష్ణ రెడ్డి, ఎంపీడిఓ రాధా రాణితో కలిసి యాచారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చౌదర్ పల్లి గ్రామం పర్యటించారు. ఈ సందర్భంగా సీఈఓ మాట్లాడుతూ... పరిసరాల పరిశుభ్రత పై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని, గ్రామాల్లో పేరుకుపోయిన వ్యర్థ పదార్థాల వల్ల ఎన్నో వ్యాధులు సంభావిస్తున్నాయని, వీటి నిర్మూలన పై విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. తల్లిదండ్రులకు పారిశుద్ధ నిర్మూలన పై అవగాహన కలిపించాలని, అందుకోసం విద్యార్థులు మంచి నీరు వాడకం, పారిశుద్ధము పై అవగాహన పెంచుకోవాలని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని,ప్లాస్టిక్ వాడకం వల్ల దీర్ఘ కాల ప్రాణాంతక వ్యాధులు సంభావిస్తున్నా, ప్లాస్టిక్ వాడకం ఆగడం లేదని, ప్లాస్టిక్ పేపర్ ప్లేట్స్, గ్లాసులు ఒకటి కాదు ప్రజలు వాడే ప్రతిదీ ప్లాస్టిక్ తో సంబంధం లేకుండా ఏ ఒక్క పని చేయడం లేదు అని, గ్రామల్లో సైతం ఈ ప్లాస్టిక్ వాడకం పెరిగిపోయిందని అన్నారు. గ్రామాల్లో పూర్వం సహజంగా అందు బాటులో ఉన్న ప్రతి వస్తువు, నేడు దొరుకుతున్నా వాడటం లేదని, మట్టి పాత్రలు, సంచులు ఇలా అన్ని సహజంగా ఉన్నా వాడకంలో అలసత్వం వహిస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థులు అవగాహన తెచ్చుకొని ఆచరణలో సాధ్యం అయ్యేలా చేయాలని తెలిపారు.అనంతరం చౌదరిపల్లి రైతులను కలిసి ఉపాధి హామీ ద్వార హార్టీ కల్చర్ మొక్కల పెంపకం గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శ్రీలత, ఈసీ శివ శంకర్ రెడ్డి, టీ ఎ రాజు, పంచాయతీ కార్యదర్శి తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.



# సెల్ టవర్ సమస్యపై ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారిని కలిసిన ఇంద్రనగర్ కాలనీవాసులు



**ఉప్పల్ సెప్టెంబర్ 19 (జనంసాక్షి):** రామంతపూర్ డివిజన్ ఇంద్రానగర్ కి చెందిన దక్షిణామూర్తి చారి తన మూడో అంతస్తు పెంట్ హౌస్ పైన ఎయిర్ టెల్ కంపెనీ వారి సెల్ టవర్ ను నిర్మించుకున్నారు.ఈ సెల్ టవర్ కి సంబందించి ఎటువంటి పర్మిషన్ లేదు సెల్ టవర్ నిర్మాణం వల్ల కాలనీ వాసులు ఇబ్బందులకి గురి అవుతున్నారు అని. దీనివలన రేడియేషన్ సమస్య తొ పాటు అనేక ఆరోగ్య సమస్య లు కలుగుతున్నాయి . కావున దయచేసి ఈ కాలనీ నుంచి సెల్ టవర్ నిర్మాణాన్ని తొలిగించాలని కాలనీ వాసులు అందరు బిఆర్ఎస్ నాయకులు గంధం నాగేశ్వరావు అద్వర్యం లో ఎమ్మెల్యే ని వినతి పత్రం ఇచ్చిరు .ఈ సమస్య పై సానుకూలముగా స్పందించిన ఎమ్మెల్యే గారు ఈ సమస్య ను తప్పకుండ నెరవేరుస్తామని తెలిపారు

# సెమీ స్కిల్డ్ కార్మికులుగా గుర్తించి ఆర్డర్ కాపీ ఇవ్వాలి

- విద్యుత్ డీఈకి వినతిపత్రం అందజేసిన స్పాట్ బిల్లింగ్ కార్మికులు



**ఖైరతాబాద్, సెప్టెంబర్ 19 (జనంసాక్షి) :** విద్యుత్ శాఖలో పనిచేస్తున్న స్పాట్ బిల్లింగ్ కార్మికులను టీజీఎస్పీడీసీఎల్(దక్షిణ విభాగం) సెమీ స్కిల్డ్ కార్మి కులుగా గుర్తించి ఆర్డర్ కాపీని ఇవ్వాలని పలువు రు తాండూరు విద్యుత్ డీఈ భానుప్రసాద్ కు శుక్ర వారం వినతి పత్రం అందజేశారు. గత 20 ఏళ్లుగా ఫీస్ రేట్ బేసి స్పై టీజీఎస్ పీడీసీఎల్లో పని చేస్తు న్న 1,300 మంది స్పాట్ బిల్లింగ్ కార్మికులకు పల్లె ల్లో రూ.5 వేలు, పట్టణాల్లో రూ.7వేలు చెల్లిస్తున్నారన్నారు. చాలీ చాలని జీతాలతో కుటుంబ పోషణ భారంగా మారిందన్నారు. అయితే గత నెలలో టీజీఎన్పీడీ సీఎల్(ఉత్తర విభాగం) బిల్లింగ్ కార్మికు లను సెమీ స్కిల్డ్ కార్మికులుగా గుర్తించి ఆర్డర్ కాపీ లను అందజేసిందన్నారు. ఒకే రాష్ట్రంలో పనిచేస్తు న్న కార్మికులకు ఒకే విధమైన విధానం లేకపోవడం సమంజసం కాదన్నారు. వెంటనే ఉన్నతాధికా రు లు స్పందించి బిల్లింగ్ కార్మికులకు ఆర్డర్ కాపీలు ఇవ్వాలని, లేనియెడల విధులు బహిష్కరిస్తామని హెచ్చరించారు. లక్ష్మీకాంత్ రెడ్డి, రఫీక్, ప్రతాప్ రెడ్డి, నర్సిములు, సంపత్, హన్మంతు, బాబ్జి తదితరులు విన తిపత్రం ఇచ్చిన వారిలో ఉన్నారు.

# పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యానికి భద్రత

- ఎంపిటిసిల ఫోరం మండల తాజామాజీ అధ్యక్షుడు శ్రీనివాస్



**మొయినాబాద్ సెప్టెంబర్ 19 (జనంసాక్షి) :** పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యానికి భద్రత అని ఎంపిటిసిల ఫోరం మండల తాజామాజీ అధ్యక్షుడు మోర శ్రీనివాస్ పేర్కొన్నారు. ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛత హీ సేవా 2025 ఈ నెల 17వ తేదీ నుంచి అక్టోబర్ 2 వరకు కొనసాగుతున్న పరిసరాల పరిశుభ్రత ఆరోగ్యాలకు భద్రత కార్యక్రమంలో భాగంగా రెడ్డిపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు పంచాయతీ కార్యదర్శి రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించి విద్యార్థులు, అధ్యపకులు, గ్రామస్తులతో కలిసి మానవ హారం నిర్వహించారు. అనంతరం పరిసరాల పరిశుభ్రతపై ర్యాలీ నిర్వహించి పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపిటీసీల ఫోరం మండల తాజామాజీ అధ్యక్షుడు మోర శ్రీనివాస్ మాట్లాడుతూ.. పరిసరాల పరిశుభ్రత ప్రజలందరికి ఎంతో అవసరమన్నారు. ప్రతి మానవుడికి ఆరోగ్యాలకు భద్రతగా ఉండాలంటే స్వచ్ఛత హీ సేవా చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గ్రామాల్లో ప్రజల సహకారంతో శ్రమదానాలు, పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించుకోవడం ఎంతో అవసరం ఉందన్నారు. రోడ్లపై మురుగు కాలువల్లో ఉన్న వ్యర్థాలను తొలగించి స్వచ్ఛ శ్రామికుల సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కురుస్తున్న వర్షాల వల్ల వివిధ రకాల రోగాలు వచ్చే అవకాశం ఉందని అన్నారు. స్యూవరణ హితమైన పరిశుభ్రత కోసం అందరం కృషి చేసుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి రంజిత్ కుమార్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ద్వారా స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం నిర్వహిస్తుందని తెలిపారు. సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు ప్రతి రోజు వివిధ కార్యక్రమాలు నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. పర్యావరణ హితమైన పండుగల పరిసరాల పరిశుభ్రతను నిర్వహించుకునేందుకు అందరం కలిసి జరుపుకుందామన్నారు. మన గ్రామాలను పరిశుభ్రంగా మార్చుకుందామని పేర్కొన్నారు. అప్పుడే గ్రామాల అభివృద్ధితో పాటు ప్రజల ఆరోగ్యం, భద్రత కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పూర్ణచందర్ రావు, లాలయ్య, ఉపాధ్యాయులు సుధాకర్, రవీందర్, నారాయణ, ముజీబ్, శివకుమార్, దానయ్య, కవిత, శకుంతల తదితరులు పాల్గొన్నారు.

## ఎత్మార్ పల్లి గ్రామానికి బస్సు నడిపించండి సారూ

- మెహిదీపట్నం డిపో మేనేజర్‌కు వినతి



**మొయినాబాద్ సెప్టెంబర్ 19 (జనంసాక్షి) :** మండల పరిధిలోని ఎత్మార్ పల్లి గ్రామానికి నిత్యం వచ్చే బస్సు రావడం లేదని ఆ గ్రామస్తులు, నాయకులు కలిసి మెహిదిపట్నం డిపో మేనేజర్ కృష్ణమూర్తికి వినతిపత్రం ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా మెహిదీపట్నం డిపో కార్యాలయంలో ఎత్మార్ పల్లి గ్రామస్తులు ప్రవీణ్ రెడ్డి తదితరులు కలిసి వినతిపత్రం అందజేసి వారు డిపో మేనేజర్‌తో మాట్లాడుతూ..నెల రోజుల నుంచి మెహిదీ పట్నం నుంచి నక్కలపల్లి వెళ్లే బస్సు ఎత్మార్ పల్లి గ్రామం మీదుగా రావ డం లేదని వివరించారు. తోల్కట్ట చౌరస్తా నుంచి నక్కలపల్లి వరకు రోడ్డు రీబీట్లో భాగంగా మరమ్మత్తులు నిర్వహిస్తున్నప్పటికి రోడ్డు పక్కన నుంచి లారీలు, కార్లు, ట్రాక్టర్లు వెళున్నాయని తెలియజేశారు. కానీ మెహిదీపట్నం నుంచి నక్కలపల్లికి వచ్చే ఆర్టీసీ బస్సు ప్రైవేటు బస్సు కావడంతో బస్సు యాజమాన్యం ఈ బస్సును మొయినాబాద్ నుంచి కేతిరెడ్డిపల్లి, నక్కల పల్లికి నడువుతున్నారన్నారు. దీంతోఎత్మార్ పల్లి, తోల్కట్ట విద్యార్థులు నిత్య ం పాఠశాలలకు వెళ్లే వారు కాలినడకన ప్రయాణిస్తున్న ఇబ్బందులు పడు తున్నారన్నారు. యధావిధిగా తోల్కట్ట నుంచి నక్కలపల్లి బస్సును నడపా లని డిపో మేనేజర్ కృష్ణమూర్తిని కోరినట్లు ప్రవీణ్ రెడ్డి పేర్కొన్నారు.

## ఆపరేషన్ సింధూర్ పై వ్యాసరచన పోటీలు

- గెలుపోందిని విద్యార్థులకు బహుమతులు
- రాష్ట్ర మహిళా మోర్చా కార్యదర్శి తాండూర్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ సహుశ్రీలత



**తాండూరు సెప్టెంబర్ 19(జనంసాక్షి):** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన సేవా కార్యక్రమంలో భాగంగా బుధవారం పట్టణంలో ని మల్ రెడ్డి పల్లి ఉన్నత పాఠశాలలో 8 9 10 వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన సేవా కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర మహిళా మోర్చా కార్యదర్శి తాండూర్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ఆధ్వర్యంలో ఆపరేషన్ సింధూర్ పై వ్యాసరచన పోటీని నిర్వహించి వారికి ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో మనదేశం పురోభివృద్ధి చెందిందన్నారు. మనందరికీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్ఫూర్తిదాయక మన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు నాగారం మల్లేశం , మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు కృష్ణ ముదిరాజ్, బంటారం భద్రేశ్వర్, కృష్ణ, ప్రహ్లాద్ ,కిరణ్, ప్రధానోపాధ్యాయులు అనురాధ, అంతప్ప ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి గ్రామంలో నాణ్యమైన విత్తనాలు వరి పొలాల సందర్శన




**యాచారం, సెప్టెంబర్ 19(జనంసాక్షి) :** వరికే ఎన్ఎం 1638 ఫౌండేషన్ సీడ్ పంటల పరిశీలనలో భాగంగా మండల కేంద్రంలోని గన్ గల్, మొగుళ్ళ వంపు, యాచారం, నానక్ నగర్ గ్రామల్లో శాస్త్రవేత్త డా" వాణిశ్రీ, వ్యవసాయ అధికారి రావినాథ్ తో కలిసి శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..."నాణ్యమైన విత్తనం – రైతన్నకు నేస్తం" అనే వినూత్న కార్యక్రమాన్ని చేపట్టి, పంట సాగులో నాణ్యమైన విత్తనం పాత్రను గుర్తించి, వరి కేఎన్ ఎం 1638 ఫౌండేషన్ ఇచ్చిన విత్తన పంటల పరిశీలనలో భాగంగా రైతులకు తగు సూచనలు ఇచ్చారు. పొట్ట దశలో ఉన్న వరి పొలం లో యూరియా వాడకూడదని, తాలు గింజలు ఏర్పడే అవకాశం ఎక్కువగా ఉందన్నారు. యూరియా అధిక మోతాదు లో వాడొద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ లు, రైతులు పాల్గొన్నారు.

## భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కలిసిన బిజెపి నాయకులు



**రాజేంద్రనగర్, సెప్టెంబర్19 (జనంసాక్షి):** భాజపా రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర భాజపా అధ్యక్షులు ఎన్. రామచందర్ రావు ని శుక్రవారం మైలార్ దేవ్ పల్లి డివిజన్ బిజెపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డివిజన్‌లో జరగబోయే పార్టీ అభివృద్ధి కార్యక్రమాలు , చేపట్టబోయే బీజేపీ కార్యక్రమాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సురెడ్డి వినయ్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ మల్లేశ్ యాదవ్, ఓబీసీ రాష్ట్ర నాయకుడు ఆడికె రాజు, ఎస్సీ మోర్చా పార్లమెంట్ కన్వీనర్ జోగు రవి, ఓబీసీ అసెంబ్లీ కన్వీనర్ బొమ్మ రాజు, నర్సింహ, జి. అంజి , సామా రాహుల్ రెడ్డి , రాంప్రసాద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## హైదర్ నగర్ డివిజన్ ఘనంగా బిఆర్ఎస్ నాయకులు సుబ్బరాజు జన్మదిన వేడుకలు

**కూకట్ పల్లి సెప్టెంబర్ 19(జనంసాక్షి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని హైదర్ నగర్ డివిజన్లో హెచ్ఎంటి హిల్స్‌లో బిఆర్ఎస్ నాయకులు వెంకటసుబ్బారాజు పుట్టినరోజు వేడుకలు పార్టీ కార్యకర్తలతో నాయకులతో కలిసి ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హాజరై శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హైదర్ నగర్ డివిజన్లో బిఆర్ఎస్ కార్యకర్తలకు నాయకులకు కలిసిమెలిసి ఉంటూ పార్టీ కార్యకలాపాలలో చురుగ్గా పాల్గొంటారని నాయకుడు సుబ్బరాజు అని ఎమ్మెల్యే కృష్ణారావు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్విన్ కాలనీ డివిజన్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు, శ్యామల రాజు, సంజీవరెడ్డి, శ్రీనివాసరావు, శ్రీకాంత్, , పెద్ద భాస్కర్,వాళ హరీష్ రావు, గోపరాజు శ్రీనివాస్,రాంబాబు రాజు,శివరావు పాల్గొన్నారు.



## దేవాలయాల అభివృద్ధితో మనశాంతి

- మండల ఎంపీటీసీల ఫోరం తాజీమాజీ అధ్యక్షుడు మోర శ్రీనివాస్



**మొయినాబాద్ సెప్టెంబర్ 19 (జనంసాక్షి) :** దేవాలయాలను అభివృద్ధి చేసుకున్నప్పుడే భక్తిభావనతో ప్రజలలో మనశాంతి, ప్రశాంతత నెలకొంటుందని మొయినాబాద్ మండల మండల ఎంపీటీసీల ఫోరం తాజీ మాజీ అధ్యక్షుడు, రెడ్డిపల్లి మాజీ ఎంపీటీసీ మోర శ్రీనివాస్ అన్నారు. గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న పోచమ్మ, మైసమ్మ, నాగులమ్మ దేవాలయాల నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పోచమ్మ దేవాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన విగ్రహాలను సందర్శించి పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. రెడ్డిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న దేవాలయాల నిర్మాణానికి అందరం కృషి చేసుకుందామని పేర్కొన్నారు. దేవాలయాల నిర్మాణంలో గ్రామస్తులందరూ సహకరించుకోని దేవాలయాలను నూతనంగా నిర్మించుకున్నప్పుడే గ్రామంలో భక్తులలో భక్తిభావనతో పాటు క్రమ శిక్షణ, మనశాంతి లభిస్తుందన్నారు. ఇందుకు అందరూ సహకరించుకుంటూ దేవాలయాల నిర్మాణాలను అభివృద్ధి చేసుకుందామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సుదర్శన్ రెడ్డి, యాదగిరి, సత్తిరెడ్డి, రాంచందర్, పరాందామాగౌడ్, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## ఇసాక్ పటేల్ కు రూ.60 వేల సీఎం అర్ ఎఫ్ ఆర్థిక సహాయం



**తాండూరు సెప్టెంబర్ 19(జనంసాక్షి):** యాలాల మండలం జుంటుపల్లి గ్రామానికి చెందిన ఇసాక్ పటేల్ కు రూ.60 వేల సీఎం అర్ ఎఫ్ ఆర్థిక సహాయం చెక్కును తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అందించారు. గుండెపోటుతో అనారోగ్యం నేపథ్యంలో ఆసుపత్రి పాలై నగరంలోని మల్లారెడ్డి ఆసుపత్రిలో చికిత్స పొందిన ఇసాక్ పటేల్ ఆర్థిక సహాయం కోసం మహేందర్ రెడ్డి కార్యాలయాన్ని సంప్రదించారు. ఈనెల పదంలో మంజూరైన 60000 చెక్కును ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ మహేందర్ రెడ్డి శుక్రవారం ఆయనకు అందించారు. ఆయన కుటుంబానికి అండగా నిలుస్తానని చెప్పారు. గ్రామ మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి, నాయకులు సిద్దయ్య గౌడ్, సిహెచ్ శేఖర్ తదితరులు అయిందా ఉన్నారు.

# ఘనంగా స్టూడెంట్ యాన్యువల్ నాలెడ్జ్ షేరింగ్ కాన్ఫరెన్స్ 2025 ప్రారంభం



**హైదరాబాద్ (జనంసాక్షి) :** అపోలో హాస్పిటల్స్ ఎడ్యుకేషన్, రీసెర్చ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కన్సార్టియం ఆఫ్ అక్రెడిటెడ్ హెల్త్‌కేర్ ఆర్గనైజేషన్స్ (సీఏహెచ్‌ఓ) సహకారంతో స్టూడెంట్ యాన్యువల్ నాలెడ్జ్ షేరింగ్ కాన్ఫరెన్స్ 2025 (ఎస్ఏకేసీఓఎన్) ఈరోజు ప్రారంభమైంది. ఈ రెండు రోజుల సదస్సు కు డాక్టర్ విశ్వనాధ్ అట్లూరి చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ greenco, మరియ డాక్టర్ విజయ్ అగర్వాల్ ప్రెసిడెంట్ CAHO హాజరయ్యారు. ఈ ఈవెంట్ అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ ఆడిటోరియం, భవనం వెంకటరామ్ ఆడిటోరియం, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీలో నిర్వహిస్తున్నారు. ఈ సమ్మేళనంలో ఆరోగ్యం, సస్టైనబిలిటీ, అకడమిక్ రంగాల నిపుణులు, నాయకులు ఒకచోట చేరి 'సస్టైనబిలిటీ, గ్రీన్ హెల్త్‌కేర్' అనే థీమ్‌పై చర్చలు జరిపారు. ఈరోజు ప్రధాన అతిథిగా విచ్చేసిన డాక్టర్ విశ్వనాథ అట్లూరి చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ greenco, మరియ డాక్టర్ విజయ్ అగర్వాల్ ప్రెసిడెంట్ CAHO ఎస్ఏకేసీఓఎన్ 2025 సావనీర్‌ను ఆవిష్కరించారు.

శనివారం జరగనున్న అధికారిక ప్రారంభోత్సవానికి డాక్టర్ బీర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ గంటా చక్రపాణి అధ్యక్షత వహించనున్నారు. రిజిస్ట్రార్ డాక్టర్ ఎల్వీకే రెడ్డి గెస్ట్ ఆఫ్ హానర్‌గా పాల్గొననున్నారు. ప్రముఖ సస్టైనబిలిటీ కార్యకర్త, ఢిల్లీ అపోలో హాస్పిటల్స్ కార్పొరేట్ అఫైర్స్, సస్టైనబిలిటీ హెడ్ డాక్టర్ కరణ్ ఠాకూర్ ఈ సమావేశంలో కీ నోట్ అడ్రస్ ఇవ్వనున్నారు.

# సేవ పక్షం స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో పాల్గొన్న కొప్పుల నర్సింహ్మా రెడ్డి



**హయత్ నగర్, సెప్టెంబర్ 19 (జనం సాక్షి) :** మన్సూరాబాద్ డివిజన్ లోని గవర్నమెంట్ హాస్పిటల్ లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని, దేశవ్యాప్తంగా జరుగుతున్న సేవా పర్వ కార్యక్రమం లో భాగంగా భారతీయ జనతా పార్టీ మన్సూరాబాద్ ఓబీసీ మోర్చా, డివిజన్ అధ్యక్షులు మునగాల హరీష్ రెడ్డి ఆధ్వర్యం లో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఓబీసీ రాష్ట్ర కార్యదర్శి భరత్ ప్రసాద్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సంజయ్, జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి లు హాజరైనారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి విజన్‌కు స్ఫూర్తిగా స్వచ్ఛ భారత్ కార్యక్రమాలు ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. పరిశుభ్రమైన పరిసరాలు ఉన్నప్పుడే ఆరోగ్యకరమైన సమాజం ఏర్పడుతుందని వారు తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం బిజెపి ఎల్లప్పుడూ సేవా కార్యక్రమా లతో ముందుండి పని చేస్తుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో మహిళా మోర్చా డివిజన్ అధ్యక్షులు మంగారెడ్డి, ఓబీసీ మోర్చా డివిజన్ అధ్యక్షులు పందుల ప్రవీణ్ కుమార్ గౌడ్, లింగాచారి, అమరేష్ ముదిరాజ్, ఏంజాల జగన్, శ్రీధర్ గౌడ్, నాంపల్లి రామేశ్వర, నూకల పద్మా రెడ్డి, ప్రమోద్ రెడ్డి, సాయిరాం గౌడ్, జయ తేజ చౌదరి, వెంకటరమణ గౌడ్, కవితా రెడ్డి, అనిత రెడ్డి, విజయ్ కుమార్, రాము, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా "అడ్వాన్స్డ్ గ్రో హెయిర్ గ్లోస్కిన్ క్లినిక్" వార్షికోత్సవం




## ముఖ్య అతిథిగా హాజరైన బిఆర్ఎస్ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్




**కొంపల్లి సుచిత్ర సెప్టెంబర్ 19 (జనం సాక్షి) :** కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని "అడ్వాన్స్డ్ గ్రో హెయిర్ గ్లోస్కిన్" మొదటి వార్షికోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతిప్రజ్వలన వెలిగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అత్యాధునిక వసతులు, సాంకేతిక పరిజ్ఞానంతో ఏర్పాటైన మొదటి మూడు సంవత్సరాలలో దేశవ్యాప్తంగా 104 బ్రాంచీలు, హైదరాబాద్ నగరవ్యాప్తంగా 11 బ్యాంకులను ఏర్పాటుచేసుకుని వేలాదిమంది కస్టమర్లను సంపాదించుకొని మంచి ట్రీట్మెంట్ ను అందజేస్తూ ఆదరాభిమానాలు చూరగొన్న "అడ్వాన్స్డ్ గ్రోహెయిర్, గ్లోస్కిన్ క్లినిక్" మరింత అభివృద్ధి చెందాలన్నారు. రానున్న రోజుల్లో 200 బ్రాంచ్ ఏర్పాటు వైపుగా ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, మున్సిపల్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ శిరీష ప్రవీణ్, పూజారి వసంత లక్ష్మణ్ గౌడ్, సూరారం డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, నాయకులు భూలక్ష్మణ్, కిట్టు, అడ్వాన్స్డ్ గ్రోహెయిర్ గ్లోస్కిన్ క్లినిక్ వ్యవస్థాపకులు, మేనేజింగ్ డైరెక్టర్ శరణ్ వెల్ జే, ఫ్రాంచైజ్ భాగస్వామ్యులు హరిన్యా గౌని, శ్రీధర్ పురుషోత్తం, సిబ్బంది పాల్గొన్నారు.



# విగ్రహాల చుట్టూ ప్రహారీ గోడ వద్దు

## మున్సిపల్ కమిషనర్‌కు మెమోరాండం ఇచ్చిన సిపిఎం పార్టీ ప్రతినిధులు

**ఘట్కేసర్, సెప్టెంబర్, 19 (జనం సాక్షి):** మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ మండలం పోచారం మున్సిపల్ కమిషనర్ నిత్యానంద కు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మెమోరాండం ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు చింతల యాదయ్య, మండల కార్యదర్శి నార్కెట్‌పల్లి సబిత, మండల కమిటీ సభ్యురాలు కామ్రేడ్ గుర్రం నాగమణి మాట్లాడుతూ.. రాజీవ్ గృహకల్పలో చౌరస్తాలో ఉన్న అంబేద్కర్, గాంధీజీ, బాబు జగ్జీవన్ రావ్ విగ్రహాల చుట్టూ ఉన్న ప్రహరీ గోడను కూల్చివేయాలని ఇవ్వడం జరిగింది. ఈ విషయం పై వారు మాట్లాడుతూ.. రాజీవ్ గృహకల్ప సెంటర్లో ఆర్టీసీ బస్సు, ఆటో ట్రాలీలు ఇతర వాహనాలు తిరగడం వలన ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారు కాబట్టి దీన్ని పోచారం మున్సిపల్ కమిషనర్ సందర్శించి అక్కడి ప్రజల అభిప్రాయాలను తెలుసుకొని చుట్టూ ఉన్నటువంటి ప్రహరీ గోడను తిసివేయడం వలన ఆటో పార్కింగ్,ఇతర వాహనాల పార్కింగ్ వచ్చిపోయే వాహనాలకు వీలు కలుగుతుందని కమిషనర్ కి వివరణ ఇవ్వటం జరిగింది. కమిషనర్ మాట్లాడుతూ.. నేను ఆ ప్రాంతాన్ని సందర్శించిన అనంతరము ప్రజాభిప్రాయాన్ని తెలుసుకొని, ప్రజాభిప్రయ్ సేకరన సేసి, అనుకూలిస్తే ఆ యొక్క ప్రహరీ గోడను తొలగిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా మున్సిపల్ పరిసర ప్రాంతాల్లో వీధిలైట్లు లేక ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారని, వీధిలైట్లను వేయంచాలని కమిషనర్ ని కోరడం జరిగింది. కమిషనర్ సానుకూలంగా స్పందించారని తేలిపారు. ఈ కార్యక్రమములో చింతల యాదయ్య, నార్కెట్‌పల్లి సబిత, గుర్రం నాగమణి పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో దేవి నవరాత్రులను జరుపుకోవాలి

## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో ఎలాంటి ఆటంకాలు లేకుండా నిర్వహించుకోవాలని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని నెహ్రూ నగర్‌లో త్రిశూల్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించే దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నెలకొల్పే అమ్మవారి విగ్రహాన్ని శ్రీకనకదుర్గ అమ్మవారి ఆలయం నుంచి భారీ ఊరేగింపు నడుమ మండపానికి చేర్చారు.ఈ వేడుకను ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు భక్తులందరిపై ఉండాలని మనసారా కోరుకున్నట్లు తెలిపారు.దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో నెలకొల్పే అమ్మవారి విగ్రహా ఊరేగింపును ఘనంగా నిర్వహించిన ఉత్సవ కమిటీని అభినందించారు.అనంతరం విద్యుత్ దీపాల కాంతుల నడుమ వివిధ వేషధారణలతో కళాకారులు నృత్యాలు చేస్తూ ఊరేగింపుగా మండపానికి తరలి వెళ్లారు.భారీ ఎత్తున ఏర్పాటు చేసిన ఊరేగింపును పట్టణ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో హాజరై వీక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కెక్కిరేణి శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంజద్ అలీ, బత్తుల రాజు, వేణుకృష్ణ, యూత్ సభ్యులు పాల్గొన్నారు.